# దారులవెంట మందుబాబులు

- మితిమీరుతున్న మందుబాబుల ఆగడాలు
- మెట్రోపిల్లర్లు, ఫుట్‌పాత్‌లపైనే సిట్టింగ్
- రోడ్లకు ఇరువైపులా మద్యం తాగుతూ వికృత చేష్టలు
- అటుగా వెళ్లాలంటే జంకుతున్న యువకులు, మహిళలు
- అధికారులు పట్టించుకోకపోవడం వల్లే రెచ్చిపోతున్నారన్న విమర్శ



సికింద్రాబాద్ రాణిగంజ్ వద్ద రోడ్డుపైనే మద్యం సేవిస్తున్న మందుబాబులు

హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త: సాయంత్రం అయితే చాలు నగరంలోని ప్రధాన రహదారుల వెంటనున్న మందుబాబుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. ఇటీవల హైదరాబాద్‌లో కొందరు మందుబాబులు బరితెగిస్తున్నారు. బహిరంగప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మెట్రోస్టేషన్లు, బస్‌స్టేషన్లు, ఫుట్‌పాత్, నడిరోడ్డుపై మద్యం సేవిస్తూ వీరంగం సృష్టిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, పొగ తాకడం నిషిద్ధమని తెలిసికూడా అతిగా ప్రవర్తిస్తున్నారు. తాజాగా పంజాగుట్ట మెట్రో స్టేషన్ సమీపంలో ఇద్దరు మందుబాబులు మద్యం సేవిస్తున్న వీడియో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో తాజాగా హైటెక్‌సిటీలోని సైబర్ టవర్స్ భవనం ఎదురుగా ఉన్న ట్రాఫిక్‌బూత్‌లో ఇద్దరు యువకులు మద్యం సేవిస్తున్నారు. సిగ్నల్‌వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్స్ కోసం ఏర్పాటు చేసిన బూత్‌లో కూర్చుని హాయిగా మద్యం తాగుతున్నారు. మార్గమధ్యలో ఉన్న ఈబూత్‌తో ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ క్రమబద్ధీకరించడం, సిగ్నల్స్‌ను నియంత్రించడం వంటి పనులు చేస్తుంటారు. కాగా ట్రాఫిక్‌బూత్‌లో ఇద్దరు వ్యక్తులు కూర్చోవడమే కాకుండా.. బహిరంగంగా మద్యం సేవించడం వివాదాస్పదంగా మారింది. గతరెండు రోజులుగా క్రితం ఈఘటన జరగగా అటుగా వెళ్తున్న ప్రయాణికులు వారి చేష్టలను ఫోన్‌లో చిత్రీకరించి సోషల్‌మీడియాలో పోస్టు చేయడం ఇప్పుడు వైరల్‌గా మారింది. నగరం నడిబొడ్డున అత్యంత రద్దీగా ఉండే హైటెక్‌సిటీ వద్ద ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రోడ్లపైనే పార్కింగ్..** మద్యం కొనుగోలుకు సేవించడానికి వచ్చే వారి వాహనాల పార్కింగ్‌తో రోడ్లపై నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. నిత్యం వందలాది వాహనాలు నడిచే ప్రధాన రహదారులపై ఉన్న దుకాణాల ముందు సరైన పార్కింగ్ స్థలం లేక సాయంత్రం నుండి మెదలుకొని రాత్రి 11గంటల వరకు రహదారులపై అడ్డదిడ్డంగా వాహనాలను నిలిపివేస్తున్నారు. నగరంలోని ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్, అంబర్‌పేట్, ఎల్‌బినగర్, వనస్థలిపురం, హయత్ నగర్, సికింద్రాబద్ ప్రాంతాల్లో ప్రధాన రహదారి వెంట ఉన్న మద్యం దుకాణాల ముందు వాహనాలు రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో వైన్‌షాపు కు అనుకొని ఉన్న ఇతర వాణిజ్య సముదాయాల ముందు కూడా వాహనాలు నిలుపుతుండటంతో ప్రజలు, దుకాణదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. జనావాసాల మద్య ఉన్న వైన్‌షాప్‌ల మూలంగా మందుబాబుల ఆగడాలతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నామని.. షాపుల ముందు యథేచ్ఛగా ఎక్కడ పడితే అక్కడ గంటలకొద్దీ వాహనాలను నిలిపివేస్తూ బహిరంగానే మద్యం సేవిస్తు మందుబాబుల ఆగడాలకు హద్దే లేకుండా పోతుందని, సెలవు దినాల్లో మరీ తాకిడి ఎక్కువగా ఉంటుందని ఇతర దుకాణదారులు వాపోతున్నారు.

**పర్మిట్‌రూం ఉన్నా.. రోడ్లపైనే సిట్టింగ్**

పర్మిట్‌రూమ్‌కు స్థలం కేటాయించే నిర్వాహకులు వాహనాలకు మాత్రం పార్కింగ్ కేటాయించటంలేదు. దీంతో పార్కింగ్ ఎక్కడ చేయలో తెలియక రోడ్లపైనే వాహనాలను నిలిపివేస్తున్నారు. మద్యం కొనుగోలు చేసి పర్మిట్‌రూమ్‌లలోకి వెళ్లకుండా బహిరంగ మద్యపానానికి పాల్పడుతున్నారు. చుట్టుప్రక్కల ఉన్న దుకాణాల ముందు కూర్చోని సేవిస్తున్నారు. దీంతో వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని స్థానికుల వాపోతున్నారు. రాత్రి అయితే చాలు మద్యం దుకాణాల ముందు నుండి వెళ్లాలంటే జంకుతున్నామని పలువురు మహిళలు, యువతులు తెలుపుతున్నారు. వైన్‌షాప్ పరిసర ప్రాంతాలు రాత్రయితే అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతూన్నాయని ఆందోళన చెందుతున్నారు.




## వీడనంటోన్న వర్షం.. జలమయమైన రోడ్లు

**ట్రాఫిక్ జామ్‌తో నరకయాతన**



హైదరాబాద్, జులై 25 ప్రభాతవార్త : నగరాన్ని వరుణుడు వీడనంటున్నాడు. గ్యాప్ లేకుండా కుమ్మేస్తున్నాడు. రాత్రి, పగలు నో బ్రేక్..నిరంతర వాన ధాటి.. ఎక్కడ చూసినా ట్రాఫిక్ జామ్‌లు.. నదులను తలపించిన ప్రవాహాలు...రోడ్లన్నీ జలమయం..ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో నగరవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం సాయంత్రం ఆఫీసుల ఉనుంచి ఇండ్లకు వెళ్లే సమయం కావడంతో వర్షం జోరుగా పడింది. చాలా చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. గంటల తరబడి ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడ్డారు. వర్షానికి రహదారులన్నీ జలమయం అయ్యాయి. చెరువులను తలపించేలా మారిన రోడ్లపై రాకపోకలు సాగించేందుకు నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షానికి వీధులన్నీ జలమయమయ్యాయి. రహదారులు చెరువులను తలపించాయి. వరద ఉధృతికి మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లడంతో మూతలు పైకి తేలాయి. జనం రోడ్లపై నడవలేని పరిస్థితి తలెత్తింది.వర్షానికి నగరంలో చాలా చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ఆఫీసులు, విద్యాసంస్థల నుండి నివాసాలకు పోయే వాళ్ల అవస్థలు పడ్డారు.

## 108లో ప్రసవం

**తల్లీ బిడ్డలు క్షేమం**



అల్వాల్, జూలై 25 ప్రభాతవార: 108 అంబులెన్స్ సిబ్బంది పురుడు పోసి పండంటి బిడ్డకు జన్మనివ్వడంలో కీలక పాత్ర పోషించారు. అల్వాల్ కౌకూర్‌లో నివసించే జినాద్ బేగం(26)కు పురిటి నొప్పులు అధికం అవడంతో 108కు ఫోన్ చేశారు. అంబులెన్స్ ఈఎంటి నరేష్, పైలట్ రాంబాబులు సకాలంలో స్పందించి గర్భిణి వద్దకు చేరుకున్నారు. అత్యవసరంగా పురుడు పోయాలనే నిర్ణయానికి వారు వచ్చారు. విషయాన్ని ఎమర్జన్సీ ఫిజీషియన్ డాక్టర్ అన్వేష్‌కు వివరించారు. సాధారణ కాన్పు చేయాలని సిబ్బందికి ఆయన ఆదేశాలు జారీ చేశారు. జినాద్ కుటుంబ సభ్యులు సహకారంతో అంబులెన్స్ సిబ్బంది పండంటి బిడ్డకు జన్మ నివ్వడంలో సహకరించారు. తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉండడంతో కుటుంబ సభ్యులుతో పాటుగా స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈఎంటి నరేష్ పైలట్ రాంబాబుల సమయస్ఫూర్తికి వారిని అభినందనలుతో ముంచెత్తారు.

## గోషామహల్‌లో కమలం వర్సెస్ కారు

**ముఖేష్‌గౌడ్ మరణాంతరం పట్టుకోల్పోయిన కాంగ్రెస్**

గోషామహల్, జూలై 25 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గంలో బిజెపి,టిఆర్ఎస్ పార్టీల మధ్య రాబోయే ఎన్నికల్లో ప్రచ్ఛన యుద్ధం మొదలు కానున్నంది. నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న టి.రాజాసింగ్‌ను బిజెపి అధిష్టానం సస్పెన్షన్ చేసి ఏడాది కావస్తుంది. ఇప్పటి వరకు రాజాసింగ్‌పై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయలేదు. మూడు రోజుల క్రితం ఏకంగా గోషామహల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా బరిలో నేనే అంటూ మాజీ మంత్రి దివంగత ముఖేష్ గౌడ్ కుమారుడు విక్రమ్‌గౌడ్ అన్నారు. దీంతో గోల్కొండ జిల్లా అధ్యక్షులు వి.పాండుయాదవ్‌తో బిజెపి సీనియర్ నాయకులు కొంత మంది చర్చించి ఎవరి మాటలు నమ్మవద్దన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ కాక ముందే కమలం,కారు పార్టీల నాయకులు, జోరుగా బస్తీలో తిరుగుతూ, పండుగలకు బోనాల ఉత్సవాలు జరిపే యువకులకు,బస్తీ నాయకులకు చందాలు పిలిచి ఇస్తున్నారు. బస్తీలలో తిరుగుతూ అంతర్గత ప్రచారానికి మొదలు పెట్టారు. కమలం నుంచి ఐదు మంది,కారు నుంచి 8మంది, కాంగ్రెస్ నుంచి ఎవరిని బరిలో ఉంటారో తెలియని పరిస్థితి నెలకొంది. 2023 సంవత్సరం డిసెంబర్ మాసంలో జరిగే ఎన్నికలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాక ముందే అంతర్గతగా బిజెపి,కారు నుంచి తాను రంగంలో ఉంటానంటే తానే టిక్కెట్ తీసుకుని వస్తానని తమ అనుచరుల వద్ద అంటున్నారు. నియోజకవర్గంలో ఎన్నికల సమయానికి ప్రచ్ఛన యుద్ధం మరింత జోరుగా సాగనున్నది. టిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలో లోపించిన ఐక్యతను బిజెపి సొమ్ము చేసుకుంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అధికార పార్టీ నాయకులు అధికార బలంతో బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులపై వత్తిడి పెంచి గెలిచే దిశలో ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మూడుసార్లు విజయం సాధించి రెండుసార్లు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా కొనసాగిన దివంగత కాంగ్రెస్ నేత ముఖేష్‌గౌడ్ మరణాంతరం కాంగ్రెస్ పార్టీ గోషామహల్ నియోజక వర్గంలో చల్లా చెదురైంది. గోషామహల్ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ తరుపున పోటి చేయడానికి బలమైన నాయకుడు లేక పోవడం గమనార్హం బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి ఎవరు గోషామహల్ నియోజక వర్గంలో రంగంలో ఉంటారో వేచి చూడాల్సిందే.

## అధికారమే లక్ష్యంగా పనిచేద్దాం

**బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వాహక కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్**



ఈటెల రాజేందర్‌ను సత్కరిస్తున్న ముషీరాబాద్ కార్పోరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, బీజేపీ నేతలు

ధర్నాచౌక్, జూలై 25, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావటమే లక్ష్యంగా పని చేద్దామని హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వాహక కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్ పిలుపు నిచ్చారు. మంగళవారం ముషీరాబాద్ బీజేపీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ముషీరాబాద్‌లో పార్టీ పరంగా కొనసాగుతున్న కార్యక్రమాల వివరాలను, కార్యకర్తల పనితీరును కార్పోరేటర్ సుప్రియానవీన్‌గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈటెల మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రధాని మోదీ దేశంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకుపోయి, ప్రజలను బీజేపీకి మరింత చేరువ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కార్పోరేటర్ రవిచారి, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బద్రినారాయణ, కంచికుమార్, నాయకులు ఎం.నవీన్‌గౌడ్, బీజేవైఎం నాయకులు అనిల్‌కుమార్, ఓబీసీ మోర్చా నాయకులు సత్యనారాయణ, గడ్డం నవీన్, కుషాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌ను ఈవెంట్స్ సిటీగా మార్చేందుకు చర్యలు

**రాష్ట్రపర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

హైదరాబాద్, జూలై 25,ప్రభాతవార్త: హైదరాబాద్‌ను ఈవెంట్స్ సిటీగా మార్చేందుకు ప్రభుత్వపరంగా అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు పర్యాటక, సాంస్కృతికశాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. భారీ స్థాయిలో సమావేశాల నిర్వామాణకు అనువుగా కొతనత కన్వెన్షన్ సెంటర్లను నిర్మించేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టిసిఈఐ) ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని హెచ్ఐసిసిలో నిర్వహిస్తున్న సౌత్‌ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో టూరిజం ఎండీ మనోహర్, టిసిఈఐ అధ్యక్షులు బలరామ్, ప్రధాన కార్యదర్శి రవి బూర, సదస్సు కన్వీనర్ శ్రవన్ ముదిరాజ్, టిసిఈఐ ప్రతినిధులు రమేష్ ముప్పన, తౌఖిక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వణికిస్తున్న వరుణుడు

- వర్షాల పడితే గజగజలాడుతున్న నాలాపరీవాహక ప్రాంత ప్రజలు
- నిద్రలేని రాత్రులు గడుపుతున్న పద్మాకాలనీ, నల్లకుంట వాసులు
- పనులకు సంబంధించి రూ.900కోట్ల బకాయిలు చెల్లించని జిహెచ్‌ఎంసి




పద్మాకాలనీలో నిలిచిపోయిన పనులు

హైదరాబాద్, జూలై 25 ప్రభాతవార్త: గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు పడుతుండడంతో నాలా పరీవాహక ప్రాంతాల ప్రజలు వణికిపోతున్నారు. ఎప్పుడు ఏ రూపంలో ఉపద్రం ముంచుకొస్తుందోనని భయకంపితులవుతున్నారు. హైదరాబాద్ నగరంలోని చిక్కడపల్లి, పద్మాకాలనీ, నల్లకుంట తదితర ప్రాంతాల వాసులు మాత్రం ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీవర్షాలతో నిద్రలేనిరాత్రులు గడుపుతున్నారు. ఈ విధంగా సమస్యలు తలెత్తడానికి గల కారణాలు అసంపూర్తిగా వదిలేసిన అభివృద్ధి పనులే కారణమని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా కాలనీవాసులకు శాపంగా మారాయి. నోళ్ళు తెరుచుకున్న నాలా నిర్మాణ పనులు, గుంతలమయంగా మారిన సీసీ రోడ్లు నరకం చూపుతున్నాయి. వారం రోజులుగా భారీ వర్షాలు అని వాతావరణం శాఖ హెచ్చరిక జారీ చేయడంతో ఆయా ప్రాంతాల ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. కాగా జోరుగా వర్షాలు కురుస్తుండడంతో మధ్యలో ఆగిన అభివృద్ధి, నిర్వహణ పనులు ఎలాంటి ప్రమాదాలను సృష్టిస్తాయోనని స్థానికులు బిక్కుబిక్కుమంటున్నారు. మరో వైపు బకాయిలు చెల్లించకపోవడం తో పనులు ఆపేశామని, నిధులు విడుదలైతే గానీ ప్రారంభించేది లేదని కాంట్రాక్టర్లు చెప్పడంతో సమస్యలు ఎక్కడవేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా మారింది. వర్షాల కారణంగా ఇప్పటికే స్థానిక రహదారులపై టన్నులకొద్దీ సిల్ట్, చెత్త పేరుకుపోయింది. అయితే అనేక మంది నివాసితులు తమ బైక్‌లు, కార్లు, ఇప్పుడు బురదతో నిండిపోయాయని, వాటిని మరమ్మత్తు చేయడం కష్టమని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని నాలా పరీవాహక ప్రాంతాలలోని వివిధ కాలనీలలో నాలా పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న సమయంలో పనులు నత్తనడక నడవడం, ముందస్తుగా చర్యలు తీసుకోక పోవడం వల ప్రస్తుతం ఇబ్బందులు తలెత్తుతున్నాయని వారు చెబుతున్నారు. పనులు ప్రారంభించినా నాటి నుంచి నేటి వరకు పనుల్లో పురోగతి లేదు. మరికొన్ని ప్రాంతాలలోని నాలా పరీవాహక ప్రాంతాలలో నాలా ప్రహరీగోడ నిర్మాణ కార్యక్రమాలు కూడా నిలిచిపోయిన పరిస్థితులు నేడున్నాయి. గత ఆరు సంవత్సరాలుగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు జిహెచ్‌ఎంసి, ప్రభుత్వం నిధులు మంజూరు చేయక పోవడంతో పనులు ప్రారంభానికి నోచుకోకుండా పోయాయి. పార్కుల అభివృద్ధి, భూగర్భ డ్రైనేజీ, వరదనీటి లైన్‌లు, వరదనీటి నాలాలు, పూడికతీత, శ్మశాన వాటికల అభివృద్ధి, సీసీ రోడ్ల పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లకు ఈ సంవత్సరం నుంచి పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు కాలేదని తెలుస్తోంది. కాగా హైదరాబాద్ నగరంలోని అన్ని జోన్‌లలో రూ.900కోట్ల మేర కాంట్రాక్టర్లకు జిహెచ్‌ఎంసి బకాయి పడినట్లు తెలుస్తోంది. కాగా రూ.30లక్షలతో నగరంలోని నాచారంలోని ఇందిరానగర్‌లోని రూ.30లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోగా, కాప్రా డివిజన్‌లోని మాదాపూర్ కాలనీ ప్రశాంత్‌నగర్, గ్రీన్ పార్క్ కాలనీల్లో రూ.1.20కోట్లతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం కాకపోగా మొదలుకాక గుంతల రోడ్డుపై జనం అవస్థపడుతున్నారు. లాలాపేట సికింద్రాబాద్ ఆర్‌ఐ కాలనీలో రూ.కోటితో సీసీరోడ్డు మధ్యలో నిలిచింది. ఆల్వాల్ మంజీరాకాలనీలో రూ.కోటి విలువైన సీసీరోడ్డు, వెంకటాపురం ఓల్డ్ ఆల్వాల్‌లో రూ.50లక్షల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. రూ.50లక్షలతో మల్కాజిగిరి ఉత్తమ్‌నగర్‌లో చేపట్టిన బాక్స్ డ్రెయిన్ నాలా పనులు అసంపూర్తిగా వదిలేశారు. ఖైరతాబాద్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, చార్మినార్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో ఇలాంటి ఉదాహరణం అనేకం ఉన్నాయి. అర్ధాంతరంగా నిలిచిన పనులతో చాలాచోట్ల నాలా కోసం తవ్విన గుంతలు అలాగే ఉండిపోయాయి. ఇనుక చుక్కలు ప్రమాదకరంగా మారాయి. కొన్ని చోట్ల సీసీ రోడ్డు బెడ్డు నిర్మాణం పూర్తి కాగా, మరికొన్ని చోట్ల రోడ్డు తవ్వి వదిలేశారు. వాటర్‌బోర్డు ఆధ్వర్యంలో మురుగునీటి పైప్‌లైన్‌ల నిర్మాణం కోసం వంద కిలోమీటర్లకుపైగా కాలనీ రోడ్లను గుత్తేదారులు తవ్వేశారు.

## కెసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం




చార్మినార్ వద్ద ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

చార్మినార్,జూలై 25 ప్రభాతవార్త : మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు.బిసిలకు అందిస్తున్న తరహాలోనే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని పూర్తి రాయితితో అందిస్తున్నందుకు మంగళవారం చార్మినార్ వద్ద జరిగిన కార్యక్రమం పాల్గొన్న రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని,బిసి బంధు తరహాలోనే ప్రభుత్వం మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ మసీఉల్లాఖాన్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ ఇంతియాజ్ ఇషాక్,మాజీ మైనార్టీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్‌తో పాటు పాతబస్తీకి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పూలమార్కెట్‌లో అనుమతి లేనిషాపుల కూల్చివేత



మెహిదీపట్నం, జులై 25, ప్రభాతవార్త : గుడిమల్కాపూర్ పి.ఇంద్రారెడ్డి పూలమార్కెట్‌లో అక్రమంగా వెలసిన పూలదండల షాపులను మార్కెటింగ్‌శాఖ అధికారులు కూల్చివేశారు. గత పాలకమండలి సమయంలో మార్కెట్‌లోని పార్కింగ్ స్థలంలో కొందరు వ్యాపారులు షాపులను ఏర్పాటు చేసుకొని పూలదండల వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అయితే ఈ షాపులపై కమీషన్ ఏజెంట్లు మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడంతో విచారణ చేపట్టిన అధికారులు మార్కెట్‌లో అక్రమంగా వెలసిన షాపులను గుర్తించారు. ఉన్నతాధికారులు ఆదేశాలతో మంగళవారం పూలదండల షాపులను కూల్చివేశారు.

## ఐటీ ఉద్యోగులకు మూడు విడతల్లో లాగ్‌అవుట్

**ట్రాఫిక్‌కు చెక్ పెట్టేందుకు ఐటీ సంస్థలకు పోలీసుల సూచనలు**



గచ్చిబౌలి, జూలై 25 ప్రభాతవార్త : నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హైటెక్‌సిటీ పరిధిలో గత రెండు రోజులుగా తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుండడంతో సైబరాబాద్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ కోసం దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా సాయంత్రం సమయంలో ఐటి కారిడార్ రహదారులు వాహనాలతో కిక్కిరిసిపోయి, ట్రాఫిక్ చక్రబంధంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం సాయంత్రం కురిసిన వర్షం కారణంగా ఐటి కారిడార్ పరిధిలోని మైండ్ స్పేస్, బయోడైవర్‌సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్, విప్రో చౌరస్తా కొండాపూర్ రహదారి, మియాపూర్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాలు కిలోమీటర్ల కొద్ది వాహనాల రద్దీతో కనిపించాయి. ఓవైపు వర్షం, మరోవైపు నిలిచిపోయిన ట్రాఫిక్‌తో వాహనదారులు గంటల కొద్ది రహదారులపై జాగారం చేశారు. కిలోమీటర్ ప్రయాణానికి గంటలకు పైగా సమయం పట్టడంతో వాహనదారులు ట్రాఫిక్ రద్దీతో బంబేతెత్తారు. ఏకంగా సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర సైతం పలు ప్రాంతాల్లో పర్యటించి ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉన్నాయనే ఐఎండి హెచ్చరికలతో సైబరాబాద్ పోలీసులు ట్రాఫిక్ రద్దీ నియంత్రణ కోసం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. **ఫేజ్-1 :** మాదాపూర్ ఐకియా నుంచి సైబర్ టవర్స్ రహదారిలో ఉన్న సంస్థలు మధ్యాహ్నం 3 గంటలకు కార్యాలయాల్లోని ఉద్యోగులను బయటకు పంపించే విధంగా పనివేళలు మార్చుకోవాలని సూచించారు.

**ఫేజ్-2 :** ఐకియా నుంచి బయోడైవర్‌సిటీ రహదారి, నాలెడ్జ్ సిటీ పరిసరాల్లో ఉన్న సంస్థలు సాయంత్రం 4.30 ప్రాంతంలో కార్యాలయాలను వదలి ఉద్యోగులను బయటకు పంపించే విధంగా పనివేళలు మార్చుకోవాలని సూచించారు. నాలెడ్జ్ సిటీ, నాలెడ్జ్ పార్కు, టిహబ్, గెలాగ్జీ, టిట్వా, స్కైవ్యూ, కామర్‌జోన్, దివ్యశ్రీ ఓరియన్, అసెండాస్ తదితర సంస్థలు సాయంత్రం 4.30కు ఉద్యోగులను బయటకు పంపే విధంగా చూడాలన్నారు.

**ఫేజ్-3 :** గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పరిధిలోని సంస్థలు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య తమ ఉద్యోగులను పంచే విధంగా పనివేళలు మార్చుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, విప్రో, సెంచురీస్, బ్రాడ్‌వే, వర్చుసా, అమెజాన్, హనివెల్, హిటాచీ, క్యాప్ జెమిని, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్, బిఎస్ఆర్ టెక్‌పార్కు, ఐసిఐసిఐ, వేవ్‌రాక్, సత్వా క్యాపిటల్, గార్, క్యూసిటీ, డిఎల్ఎఫ్ తదితర భవనాల్లో ఉన్న సంస్థలు షిఫ్టులవారిగా పనివేళలు మార్చుకొని ఉద్యోగులను బయటకు పంపించాలన్నారు.



## ఫీవర్ ఆసుపత్రిలో ఘనంగా బోనాల వేడుకలు

హైదరాబాద్,జూలై 25,ప్రభాతవార్త: ఫీవర్ ఆసుపత్రిలో మంగళవారం బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సులు, సిబ్బంది బోనమెత్తి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. డప్పుల దరువులతో తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, ఉద్యోగుల సంఘం నాయకులు అశోక్, ఆసుపత్రి ఆర్ఎంఓ, వైద్యులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి ప్రణీత

## మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి




చిలకలగూడలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న నాయకులు

సికింద్రాబాద్, జూలై 25 ప్రభాతవార్త: మణిపూర్ రాష్ట్రంలో రెండు జాతుల మధ్య జరుగుతున్న ఘర్షణలో మహిళల నగ్న ప్రదర్శనలు, సామూహిక అత్యాచారాలు, పరస్పర దాడులను నిరసిస్తూ చిలకలగూడ గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి మణిపూర్ మహిళలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం సికింద్రాబాద్ జోన్ నాయకుడు టి. మహేందర్ మాట్లాడుతూ దాదాపు మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో మైతీ, కూకి, నాగా జాతుల మధ్య ఘర్షణ జరుగుతోందని, ఘర్షణలను నిలువరించడంలో రాష్ట్ర బీజేపీ ప్రభుత్వం, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాలు విఫలమైయ్యాయని అన్నారు. ఈ కార్యాక్రమంలో సీఐటీయూ నాయకులు మధు, ఎల్లస్వామి, నర్సింగ్‌రావు, సురేష్, నరేందర్; రవి, రాజు, సయ్యద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : కొంతం దీపిక



లోహియా నగర్‌లో పలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్,జూలై 25 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. బిజెపి నాయకుడు మంద శ్యామ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి లోహియా నగర్‌లోని పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయం నుంచి నిర్వహించిన పలహారం బండి ఊరేగింపులో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ బిజెపి నేత మంద సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తా

**నార్సింగి సబ్ రిజిస్ట్రార్ మహ్మద్ అబ్దుల్ హాఫీజ్**



నార్సింగి, జూలై 25 ప్రభాతవార్త : ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నార్సింగి నూతన సబ్ రిజిస్ట్రార్ మహ్మద్ అబ్దుల్ హాఫీజ్ పేర్కొన్నారు. ఇన్నాళ్లు ఇక్కడ ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్‌గా పని చేసిన విజయ జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తుంది. గజ్వేల్ నుంచి బదిలీపై హాఫీజ్ నార్సింగి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు లోబడి విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నార్సింగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రజలకు వేగంగా పనులు జరిగేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. ప్రజలు తమ విలువైన భూముల క్రయ, విక్రయాల విషయంలో దళారులను ఆశ్రయించి మోస పోవద్దని, నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు వచ్చి మీ పనులు మీరే దగ్గరుండి చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజును మాత్రమే చెల్లించాలని, ఒక్క రూపాయి అదనంగా ఎవరికి ఇవ్వవద్దని నూతన సబ్ రిజిస్ట్రార్ అబ్దుల్ హాఫీజ్ సూచించారు.

## నాచారం ఓల్డ్ విలేజ్‌లో రూ. 84లక్షలతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం : కార్పొరేటర్



జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్

నాచారం, జులై 25 ప్రభాతవార్త: నాచారం ఓల్డ్ విలేజ్‌లో రూ. 84లక్షల వ్యయంతో డ్రైనేజీ సమస్యను పరిష్కరించడం జరిగిందని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓల్డ్ విలేజ్‌లో కొనసాగుతున్న పనులను వారు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నోఏండ్ల నుంచి సమస్య పరిష్కారానికి నోచుకోలేదని నేడు పనులు ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు.పనుల్లో భాగంగా ప్రస్తుతం రూ.36లక్షలు పార్టు వర్క్ పనులు జరుగుతున్నాయని మిగితా పనులు త్వరలో జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీస్, నాయకులు సాయిజన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, భూపాల్ రెడ్డి, ఎర్రం రమణా రెడ్డి, కట్టబుచ్చన్న గౌడ్, సాయిబాబా, ప్రేమ్‌కుమార్, రాంజీ, వెంకట్ రెడ్డి, నర్సింహ్మారెడ్డి, బాలచందర్, గణేష్, శ్రీనివాస్, నాగరాజు, వెంకట రాజు తధితరులు పాల్గొన్నారు.

## దళిత, బిసీ బంధు ఎంపికలపై 27న సమావేశం : మంత్రి తలసాని



దళిత బంధు ఎంపికలపై అధికారులతో సమావేశమైన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,జూలై 25 ప్రభాతవార్త: రాష్ట్రంలో దళిత బంధు 2వ విడదత లబ్ధిదారుల ఎంపికకు ఈ నెల 27వ తేదీన తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని మంత్రి తలసాని ఛాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉన్నతాధికారులకు సూచించారు. మంగళవారం మారేడ్‌పల్లిలోని ఎస్సీ,బీసీ స్పెషల్ ఆఫీసర్లతో సమావేశాన్ని నిర్వహించి వివిధ అంశాలపై చర్చించారు. ఈ నెల 27న దళిత బంధు, బీసీ బంధు లబ్ధిదారుల ఎంపికపై ఈ నెల 27న చర్చించేందుకు గ్రేటర్ హైదరాబాద్‌లోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ మేయర్‌లు హాజరు కవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కె.రమేశ్, బీసీ కార్పోరేషన్ ఈడి ఆశయన్న, స్పెషల్ ఆఫీసర్లు రాజన్న, డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **మంత్రి తలసానిని కలిసిన నూతన ఆర్‌డిఓ, ఏసీపీలు..** సికింద్రాబాద్ డివిజన్ నూతన ఆర్‌డిఓగా బాధ్యతలు చేపట్టిన రవికుమార్ సెంట్రల్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ ఎన్.బి.రత్నంలు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్‌లు పాల్గొన్నారు.

## బిజెపి విద్వేషపూరిత ఉన్మాదపు జ్వాలలను రగిలిస్తున్నది

**ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపణ**



చలో రాజ్‌భవన్' ప్రదర్శన నిర్వహిస్తున్న సుధాకర్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

సైఫాబాద్, జులై 25 ప్రభాత వార్త: మణిపూర్ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు ప్రజల మధ్య విద్వేషపూరిత ఉన్మాద జ్వాలలను రగిలిస్తున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ఆరోపించారు. హత్యలు, అత్యాచారాలు, లూటీలు జరిగి వందలాది మంది మృతి చెంది వేలాది మంది నిరాశ్రయులైనారని, లెక్కలేనన్ని చర్చిలు, ప్రార్థనా మందిరాలు ధ్వంసమై మణిపూర్ రాష్ట్ర పరిపాలన పూర్తిగా స్తంభించినా పిఎం నరేంద్రమోదీ నోరు మెదపకపోవడం తన అసమర్ధతను నిరుపించుకున్నారని ఆయన ఆరోపించారు. మణిపూర్‌లో బిజెపి సర్కార్‌ను బర్తరఫ్ చేసి, శాంతిని నెలకోల్పాలని డిమాండ్ చేస్తూ మంగళవారం లిబర్టి వద్ద ఆప్ కార్యాలయం నుంచి వందలాది మంది కార్యకర్తలు ప్లకార్డులు చేబూని 'చలో రాజ్‌భవన్' ప్రదర్శన ప్రారంభించారు. ప్రధాని, బిజెపికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో పోలీసులకు కార్యకర్తలకు మధ్యవాగ్వివాదం, తొక్కిసలాట జరిగింది. రోడ్డుమీద కార్యకర్తలు బైఠాయించారు. ఉద్రిక్త వాతావరణ ఎర్పడటంతో పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేశారు. అంతకు ముందు సుధాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య చర్చలు, సమాఖ్యవాదం, మానవ హక్కుల పరిరక్షణ భావనలను నాశనం చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మణిపూర్‌లోని రాష్ట్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఈ ప్రదర్శనలో ఆప్ నాయకులు బుర్ర రాము, హరిచరణ్, ప్రవీణ్‌కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15న మణిపూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవాలు బహిష్కరణ

**దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి ఆరోపణ**

సైఫాబాద్, జులై 25 ప్రభాతవార్త: మణిపూర్ ఘటనల వెనుక బిజెపి, ఆర్ఎస్ఎస్ రాజకీయ అజెండా ఉందని దళిత బహుజన పార్టీ ఆరోపించింది. మణిపూర్‌లో కూకి, నాగ ఆదివాసీ తెగలకు చెందిన రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లను, సంక్షేమ పథకాలను బిజెపి మద్దతుదారులైన ఓబిసి మైతి సామాజిక వర్గంకు దారాదత్తం చేయాలనే బిజెపి ప్రభుత్వం వేసిన ఎత్తుగడల వల్లనే నేడు మణిపూర్‌లో హత్యాకాండాలకు, మారణహోమాలకు దారితీసిందని పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆరోపించారు. మంగళవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన మారణకాండకు వ్యతిరేకంగా ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం నాడు నల్లజెండాలతో ఊరేగింపు నిర్వహించి నిరసన తెలియజేస్తామన్నారు. త్వరలో తమ పార్టీ మణిపూర్‌లో శాంతి యాత్ర చేపడుతుందని, బాధిత కుటుంబాలను, బాధితులను పరామర్శిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఆదివాసీ ప్రజల ఆత్మగౌరవం, సాంస్కృతిక జీవన వికాసానికి సంబంధించిన ఆర్టికల్ 371ను రద్దు చేయడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి సంకు శ్రీనివాసులు, నగర నాయకులు కురుమేటి అంజయ్య, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరం సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజధానికి ధీటుగా నార్సింగి మున్సిపాలిటీ అభివృద్ధి: ప్రకాశ్‌గౌడ్



కోకాపేట్‌లో రూ.7.కోట్లతో నిర్మించిన మినీ ఫంక్షన్‌హాల్, బిటిరోడ్డు, సీసీ రోడ్డు, డ్రైనేజి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, జూలై 25 ప్రభాతవార్త : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరానికి ధీటుగా నార్సింగి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని కోకాపేట్‌లో రూ.7.కోట్లతో నిర్మించిన సీసీ, బిటి రోడ్లు, భూగర్భ డ్రైనేజిలు, మినీ ఫంక్షన్‌హాల్‌లను చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రజలకిచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపించామన్నారు. చేసేది ప్రజలకు చెప్పడం, చేసి చూపించడం బిఆర్ఎస్ నాయకులకే చెల్లుతుందన్నారు. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న కోకాపేట్ ప్రాంతంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా మౌళిక వసతులైన మంచినీరు, డ్రైనేజి, రోడ్లు, వీధి దీపాలు, పార్కులు, కమ్యూనిటీహాళ్లు, స్మశాన వాటికలు, జిమ్‌లు ఏర్పాటు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సిహ్మా, కౌన్సిలర్లు శివారెడ్డి, శ్రీకాంత్, మాజీ ఎంపిపి మల్లేష్ ముదిరాజ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, గణేష్, ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వేత్తలకు అండగా నాచారం ఇండస్ట్రీస్ అసోసియేషన్ : సుధీర్ రెడ్డి

నాచారం, జులై 25 ప్రభాతవార్త: పారిశ్రామిక వేత్తలకు అండగా నాచారం ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఉంటుందని తెలంగాణ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ అధ్యక్షులు కె.సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. నాచారం ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆద్వర్యంలో నాచారంలోని అసోసియేషన్ భవనంలో పారిశ్రామిక వేత్తలకు, సిబ్బంది కోసం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్, ఎన్ఐఏ వెబ్‌సైట్, ఫిట్ నెస్ సెంటర్, లైబ్రరీ ని టిఎస్ఐఐసీ ఎండి ఐఏఎస్ అధికారి ఇ.వి. నర్సింహ్మారెడ్డి వర్చువల్‌గా మంగళవారం ప్రారంభించారు.



## నాలాను బాగు చేసిన జిహెచ్‌ఎంసి సిబ్బంది

హైదరాబాద్, జులై 25 ప్రభాతవార్త: ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కాచిగూడ డివిజన్‌లోని చెప్పల్ బజార్‌లోని రహమత్‌బాగ్‌లో నాలా పూడుకుపోవడం జరిగింది. దీంతో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదేశాల మేరకు మంగళవారం కాచిగూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భీష్మదేవ్, ఎస్ఎఫ్ఐ ఇంచార్జ్ అమరేశ్వరి జిహెచ్ఎంసి సిబ్బందిచే నాలాను బాగుచేయించడం జరిగింది.

## తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే : ఖురేషి

నార్సింగి, జూలై 25 ప్రభాతవార్త : వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంను హస్తగతం చేసుకొని తీరుతుందని ఏపీ మైనారిటీ ఇంచార్జి ఫహీమ్ ఖురేషి పేర్కొన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో హాత్‌సేహాత్ జోడో యాత్ర ప్రారంభోత్సవంపై కాంగ్రెస్ నాయకులంతా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖురేషి, పీసీసీ ప్రధాన కార్యదర్శి బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు మాట్లాడుతూ కర్నాటక అసెంబ్లీ ఫలితాలు కాంగ్రెస్ పార్టీలో జోష్‌ను పెంచాయన్నారు. ఇతర పార్టీల నాయకులు సైతం కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని తెలిపారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న ప్రజా ఉద్యమాలు, యాత్రలు సైతం ప్రజలను కాంగ్రెస్ పార్టీ వైపుకు ఆకర్షితులను చేశాయన్నారు. వివిధ కారణాలతో పార్టీని వీడిన కాంగ్రెస్ నాయకులు తిరిగి కాంగ్రెస్‌లోకి వరదలా వచ్చి చేరుతుండడం ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముంగి జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు అంతా పాల్గొన్నారు.

## ఘనంగా తొట్టెల ఊరేగింపు



ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ వద్ద శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో తొట్టెల ఊరేగింపు చేస్తున్న స్థానికులు

యూసుఫ్‌గూడ, జూలై 25, ప్రభాతవార్త : తెలంగాణ సాంస్కృతి అద్దం పట్టే విధంగా బోనాల ఉత్సవాలలో భాగంగా అమ్మవారి తొట్టెల ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎర్రగడ్డ మెట్రోస్టేషన్ కింద ఉన్న శ్రీనల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారి తొట్టెల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బోనాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు గంటా మల్లేష్, రాజ్‌కుమార్, గంటా శ్రీనువాస్, రవిందర్, నర్సింగ్, గడ్డం శ్రీనువాస్, రాజేష్, గంటా దయానంద్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుకార్డు ఆందోళనలో జర్నలిస్టులు పాల్గొనాలి

జీడిమెట్ల, జూలై25 ప్రభాతవార్త: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పోస్టుకార్డు ఆందోళన కార్యక్రమంలో జిల్లాలోని జర్నలిస్టులందరూ పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే ఐజేయు సూచనల మేరకు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్టుకార్డు ద్వారా తెలియజేసే విధంగా ఆందళన చేపట్టామన్నాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను ప్రశంసించిన కేసీఆర్ సంక్షేమ విషయంలో మాత్రం జర్నలిస్టులను విస్మరిస్తున్నారని తెలిపాడు. గత ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ళు, ఆరోగ్య భద్రత తదితర హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశాడు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ప్రగతి భవన్‌కు చేరే విధంగా పోస్టుకార్డులను వ్రాసి దశల వారీగా ఆందోళన చేపట్టనున్నామని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క జర్నలిస్టు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చాడు.

## మణిపూర్‌లో శాంతి నెలకొనాలని ప్రార్థనలు



చర్చిపాస్టర్లను అభినందిస్తున్న నోముల ప్రకాష్ గౌడ్, అనిల్ కుమార్ యాదవ్

తార్నాక, జులై 25 ప్రభాతవార్త: మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలు మరెక్కడ జరుగకుండా అక్కడ శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తూ శేషాపహడ్‌లోని క్రీస్తు ప్రత్యక్షత పరిచర్యలు చర్చ్‌లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు నోముల ప్రకాష్ గౌడ్,ప్రత్యేక అథితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నోముల ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మైనార్టీలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. మంచిదృక్పదంతో చర్చ్‌పాస్టర్లు చేస్తున్న ప్రార్థనలను అభినందిస్తున్నట్లు చెప్పారు. చర్చిలోకి అడుపెట్టగానే మంచి అనుభూతి కల్గిందని ఏసుప్రభు ఆశీర్వాదంతో మణిపూర్‌లో శాంతియుత వాతావరణం నెలకొనాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ఎమ్మార్ శ్రీనివాస్, టీపీసీసీ కార్యదర్శి నేతికార్ సురేష్ లాల్, చర్చి అధ్యక్షులు జాకబ్, బిషప్ అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షులు జాకబ్,రాజేంద్రప్రసాద్, కార్యదర్శి అరుణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి భూషణం, కోషాదికారి, పాస్టర్ యోనా, జాయింట్ కోషాదికారి శేఖర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ నిరీక్షణ్,నాయకులు టెంట్ హౌజ్ వేణు, లక్ష్మణ్, శివ, మహీద్, బబ్లు, పాల్, ప్రశాంత్, శంకర్ పాల్గొన్నారు.

## 52 కోట్లతో త్వరలో కొత్త బ్రిడ్జి నిర్మాణంకు శంకుస్థాపన: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



బ్రిడ్జి వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హైదరాబాద్, జులై 25 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజవర్గంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మంగళవారం మూసారంబాగ్ బ్రిడ్జి పరిసర ప్రాంతాలలో పర్యటించారు. అక్కడి ప్రజలతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మూసి నదిలో ఉధృతంగా నీరు ప్రహిస్తున్న నేపథ్యంలో, మూసారంబాగ్ బ్రిడ్జి వద్ద వరద ప్రవాహన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజలకు అండగా నిలవాలని ఆయన ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్, రాష్ట్ర మంత్రి కెటిఆర్ ఈ పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జిని నిర్మించడానికి ఆదేశాలు జారీ చేశారని, 52 కోట్ల రూపాయల నిధులతో నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరుగుతుందని కాలేరు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ విజయ్ కుమార్‌గౌడ్, ట్రాఫిక్ ఎసిపి శరత్‌కుమార్, సిఐ కిషన్, అధికారులు, పాల్గొన్నారు.

## ఈటెల బిసి,ఎంబిసి కులసంఘాల సత్కారం 30కి వాయిదా

హైదరాబాద్, జూలై 25,ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వాహణ కమిటీ చైర్మన్‌గా నియమితులైన హుజూరాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్‌ను బిసి,ఎంబిసి కులసంఘాల ఆధ్వర్యంలో నేడు జరగాల్సిన సన్మాన కార్యక్రమాన్ని ఈనెల 30కి వాయిదా వేస్తునట్లు బిసి సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు ఒప్రకటనలో తెలిపారు. అకాల వర్షాల కారణంగా ఈకార్యక్రమ తేదీని పొడిగించినట్లు తెలిపారు. వర్షాల కారణంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే బిసి ప్రతినిధులు ,నాయకులు,కార్యకర్తలకు ఇబ్బంది కలగకూడదని వాతావరణ శాఖ తుఫాన్ ఉన్నదని హెచ్చరిక జారీ చేయడంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.30న జరిగే కార్యక్రమానికి బిసి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎక్సైజ్ కమిషనర్‌ను కలిసిన బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్



కమిషనర్‌ను సన్మానిస్తున్న బాలరాజుగౌడ్, దామోదర్‌గౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్,జూలై 25,ప్రభాతవార్త: ఇటీవల ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్‌గా నియమితులైన మహమ్మద్ ఫరుకిని తెలంగాణ రెస్టారెంట్ అండ్ బార్ అసోసియేషన్ మర్యాదపూర్వకంగా కలిసింది. ఈమేరకు మంగళవారం అసోసియేషన్ సలహాదారు బి.బాలరాజ్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు విజయ్‌కుమార్‌గౌడ్, అధ్యక్షులు దామోదర్‌గౌడ్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కమిషనర్‌ను కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించి వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా బార్‌అండ్ రెస్టారెంట్స్ ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ అడిగి తెలుసుకున్నట్లు అధ్యక్షులు దామోదర్‌గౌడ్ తెలిపారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో ఎక్సైజ్ అధికారులు బార్ మ్యాప్ (బ్లూప్రింట్) వయోలేషన్ పేరుతో తనిఖీలు చేసి అడ్డగోలుగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామకృష్ణ, రాజు,కోశాధికారి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు అర్హులైన ప్రతి వ్యక్తికి అందేలా చూడాలి

**జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్**



ఎర్రగడ్డలో జరిగిన బిఆర్ఎస్ బూత్‌కమిటి సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు మాగంటి గోపినాథ్

యూసుఫ్‌గూడ, జూలై 25, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథ కాలు అర్హులైన ప్రతి వ్యక్తికి అందేలా చూడాల్సి న బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని బిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ అన్నారు. మంగళవారం ఎర్రగడ్డలో బూత్ కమిటి సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈసమావేశంలో డివిజన్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు బూత్ కమిటి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నియోజకవర్గం పరిధిలో ప్రతి ఇంటికి అందాయని ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్ళిసంక్షేమ పథకాలను వివరించాలన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కంచుకోటగా మారడానికి ప్రతి కార్యకర్త అహర్నిశలు కష్టపడ్డారని ప్రశంశించారు. నియోజకవర్గంలో జరుగుతున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణం శాశ్వతనీటి సమస్య పరిష్కారం కోసం రిజర్వాయర్ నిర్మాణం దళితుల కోసం దళిత్ స్టడీ సర్కిల్ నిర్మాణం పేద ప్రజల కోసం మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్‌ల నిర్మాణం కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ఎప్పటిపుడు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి, తదితరులు పాల్గొన్నారు.

## బస్తీవాసులకు నిత్యవసర వస్తువుల పంపిణీ



చంద్రబాబునాయుడునగర్ గుడిసెవాసులకు బ్రెడ్‌ప్యాకెట్లను అందజేస్తున్న మేకల సారంగపాణి

తార్నాక, జులై 25 ప్రభాతవార్త: ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షపు నీటి ముంపు ప్రాంతాలైన చంద్రబాబు నాయుడు నగర్ బస్తీలో బిజేపీ నాయకులు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా బిజేపీ మహాంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి బస్తీ వాసులకు నిత్యవసర వస్తువులు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ పేదలకు ఎల్లప్పుడు బిజేపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. గుడిసెవాసులు అధైర్యపడవద్దని తమ పార్టీ బాసటగా ఉంటుందని బరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రాముచర్మ, జిల్లా కార్యదర్శి ప్రకాష్ గౌడ్, సీనియర్ నాయకులు పోచయ్య యాదవ్, బిక్షపతి యాదవ్, ఆకుల శ్రీనివాస్, గోవర్ధన్, శ్రీనివాస్ చారి, గోవర్ధన్, ఉపేందర్ యాదవ్, కరుణాకర్, జమ్మికుంట వేణు, మహేష్, కృష్ణమూర్తి, రామకృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పనులు పూర్తి చేయకపోవడంపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం



సమస్యలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

నిజాంపేట్,జూలై25 ప్రభాత వార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో మంగళవారం బీజేపి రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ ఎస్ఎన్‌డీపీ పనులు ప్రారంభించి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తి చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడిన ప్రతిసారి నిజాంపేట్ కార్పొరేషన్‌ను మోడల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతానని ప్రగల్భాలు పలకడమే తప్పా, కార్పొరేషన్ అభివృద్ధికి ఇప్పటి వరకు చేసిందేమిలేదని, దమ్ముంటే ఎస్ఎన్‌డీపీ పనులపై చర్చకు రావాలని సవాలు విసిరారు. ఇప్పటికైనా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి నియోజకవర్గంలోని ప్రజలు వరద నీటితో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ఆకుల సతీష్, బుచ్చిరెడ్డి, రామచంద్రనాయక్, డాక్టర్ రాజు, శేషారావు, విజయ్, సాయిరెడ్డి, అశోక్‌నాయక్, ప్రసాద్‌రాజు, కుమార్‌గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టికళల ఖజానా, సకల కళారూపాల నజరానా తెలంగాణ

**తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ**



ఆదివాసీ కళామహోత్సవంలో ప్రసంగిస్తున్న మామిడిహరికృష్ణ, విశ్వకర్మ డిఆర్‌కె, కె.శ్రీధర్ తదితర అతిథులు

రవీంద్రభారతి, జూలై 25 ప్రభాతవార్త : తెలంగాణ అంటేనే మట్టికళల ఖజానా, సకలకళారూపాల నజరానా, ఆదివాసీ జీవన సంస్కృతికి నిలువెత్తు సంతకం, జానపద సంస్కృతిక కళారూపాలకు, నాట్యప్రదర్శనలకు పెట్టనికోటని, నిజానికి ప్రపంచంలో మొట్టమొదటిగా నాట్యం చేసింది ఆదివాసులేనన్న తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, అత్యంత ప్రాచీనమైన మొదటి మానవజీవన చిరునామా, ఆది పాదం, నినాదం, నాట్యం, జీవనంల సమ్మిళితమే ఆదివాసీయుల జీవన విధానమని, మన సంప్రదాయాలన్నింటికీ మూలాలు ఆదివాసీలేకాక తెలుగుభాషకు తొట్టతొలి మూలాలు, మాతృక గోండు భాషలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. ఆదివాసీ కళాకారులు సంప్రదాయ నృత్య కళారూపాల ప్రదర్శనలు ప్రతిష్టాత్మక జాతీయవేదిక రవీంద్రభారతి తరగని శోభతో, సకలజనహారతి, సకలకళల భారతయ్యిందని చమత్కరిస్తూ, సంస్థ యువ డైరెక్టర్ కాత్లే శ్రీధర్ తనజాతి బిడ్డలందరిని ఇక్కడికితెచ్చి ఆదివాసీ కళామహోత్సవం చేయాలన్న సంకల్పం, జాతిపట్ల నిబద్ధత చాలా గొప్పదని ఆదివాసీ కళలు విశ్వవ్యాప్తం కావాలన్న లక్ష్యం ఎనలేనిదని శ్రీధర్ కళాసేవను కొనియాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. మామిడి హరికృష్ణ, విశిష్ట అతిథులు దక్షిణ భారత సాంస్కృతిక సెంటర్ ప్రోగ్రాంబోర్డు సభ్యుడు డా. విశ్వకర్మ డి.రమేష్‌కుమార్, మైమ్ మధు, ఆదివాసీ నాయకుడు వేణు, సాయంవిక్రమ్‌తో కలిసి కళాకారులను సత్కరించారు.

## దేవాలయాలు ఆధ్యాత్మిక భావాన్ని పెంచుతాయి

**హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్**

చిక్కడపల్లి, జూలై 25 ప్రభాతవార్త: దేవాలయాలు ఆధ్యాత్మిక భావాన్ని పెంచుతాయని హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ అన్నారు. మంగళవారం సాయంత్రం చిక్కడపల్లి బాపూనగర్‌లోని ఎల్లమ్మ దేవాలయంలో భాను జంగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శాంతి పూజా కార్యక్రమంలో ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మణిపూర్ సంఘటన సిగ్గుచేటు - బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఛాడ వెంకట్‌రెడ్డి



జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

**హయత్‌నగర్, జూలై 25 ప్రభాతవార్త :** మణిపూర్‌లో జరిగిన అమానుష సంఘటన సిగ్గుచేటని... సంఘటనకు బాధ్యత వహించి ప్రధాని రాజీనామా చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు రవీంద్రాచారి, రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి డిమాండ్ చేశారు. సంఘటనను నిరసిస్తూ పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు మంగళవారం హయత్‌నగర్‌లో సీపీఐ నాయకులు జాతీయ రహదారి పై ర్యాలీ నిర్వహించి ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ... మూడునెలల క్రితం మహిళలను వివస్త్రలుగా ఊరేగించి వారిపై అత్యాచారం చేసి హత్యచేసినా అక్కడి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. వెంటనే అక్కడి ముఖ్యమంత్రిని భర్తరఫ్ చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో మిలిటెంట్ పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్‌నాయక్, నాయకులు వేణుగోపాలచారి, సక్రునాయక్, నవనీత, అరుణ, సరిత పాల్గొన్నారు.

**తుర్కయంజాల్ చౌరస్తాలో ...** మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి తుర్కయంజాల్‌లో సభను ఏర్పాటు చేసారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య, సిపియం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు డి. కిషన్‌లు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసలకు ఆ రాష్ట్ర సిఎం బీరేన్ సింగ్, కేంద్రంలో ప్రధాని మోడీలే కారణమన్నారు. హింసకు పాల్పడిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని, హింసను అదుపు చేయలేని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.ఆశీర్వాదం, యం.సత్యనారాయణ, ఎన్ యాదగిరి, పి.జంగయ్య, మాధవరెడ్డి, కృష్ణ, డి.శివ ప్రసాద్, లక్‌పతి, గువ్వల రాజు, భాస్కర్, పల్లపు శివకుమార్, మహిళా సంఘం నాయకురాలు మస్కు జ్యోతి, కమలి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిపోయిన నాలా రిటేనింగ్ వాల్



స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ అరుణ

**సైదాబాద్, జూలై 25 ప్రభాతవార్త:** గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో శంకేశ్వర్ బజార్‌లోని నాలా వెంబడి ఉన్న గోడ కూలి పోవడంతో కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి మంగళవారం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాలా వెంబడి రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలని, ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించాలని సూచించా రు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, వినోద్, కిషోర్, నాగరాజు, రాకేష్, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఆదిబట్ల ఎస్ఐ వెంకటేష్

**తుర్కయంజాల్, జూలై 25 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తా వద్ద అడ్డ కూలీలకు, పెద్దలకు, మహిళలకు సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదిబట్ల పోలీస్ స్టేషన్ సీఐ రవీందర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్ఐ శివరాత్రి వెంకటేష్ మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపట్ల ప్ర జలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు 24 గంటలు అందుబా టులో ఉంటామని, నేర రహిత సమాజంలో పోలీసులు కీలకమని, జన రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్, శ్రీకాంత్, నాయకులు గండికోట కృష్ణయ్య, ఎండి భాష, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి : లింగాల రాహుల్‌గౌడ్

**ఎల్.బి.నగర్, జులై 25 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల కు అండగా నిలుస్తుంది అని కొత్తపేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ పేర్కొన్నారు. బండ్లగూడకు చెందిన వి.సంతోష్ అనే వ్యక్తికి గుండెపోటు రావడంతో యశోద హాస్పిటల్‌లో చికిత్స చేయించుకు న్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన సంతోష్ కొత్తపేట డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్‌గౌడ్‌ని కలవడంతో ఆయన వెంటనే ఈ విషయాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్షరూపాయలు మంజూరు చేయించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన లక్ష రూపాయల చెక్కును రాహుల్‌గౌడ్ మంగళవారం కొత్తపేటలోని తన కార్యాలయంలో సంతోష్‌కు అందజేశారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: విజయరంగా

**ఎల్.బి.నగర్, జులై 25 ప్రభాతవార్త :** ఇటీవల కురుస్తున్న వర్షాలు నేపథ్యం లో ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని లైన్స్‌క్లబ్ హెల్త్ క్యాంప్ చైర్మన్, వార్డు సభ్యుడు డాక్టర్ బి.విజయరంగా సూచించారు. ముఖ్యంగా మూసి పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు కురుస్తున్న భారీ వర్షాలకు హిమాయత్‌సాగర్, హుస్సేన్‌సాగర్‌లో నీటిమట్టం ఎక్కువ కావడంతో గేట్లు తీసి వదిలే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దీంతో లోతట్టు ప్రాంతాలకు వరద నీరు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రమాదకర పరిస్థితులు ఉంటే దగ్గరలోని జిహెచ్‌ఎంసి అధికారులకు సమాచారం ఇవ్వాలని దీంతో అధికారులు అప్రమత్తమై సహకారం అందిస్తారని తెలిపారు.

## ఘనంగా మున్నూరు కాపు బోనాల ఉత్సవాలు

**ఎల్.బి.నగర్, జులై 25 ప్రభాతవార్త :** మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యం లో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆర్కేపురం డివిజన్ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో మంగళవారం సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మున్నూరు కాపు సంఘం ప్రతినిధులను నిర్వాహకులు సన్మానించారు.మున్నూరు కాపు లు ఐకమత్యంతో ముందుకు సాగాలని నాయకులు సూచించారు. ఈ కార్య క్రమంలో నాయకులు పుట్టాం పురుషోత్తంరావు, పులిపాటి త్రివేది, తోట రాజుపటేల్, అనంతుల నవీన్, ఏక్క రమేష్, పుట్టం విజయ్ పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**ఎల్.బి.నగర్, జులై 25 ప్రభాతవార్త :** ఎన్టీఆర్ నగర్లోనే ఉర్దూ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి, ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ నగర్ ఫేస్ 2లోని ఉర్దూ మీడియం స్కూల్ ను డివిజన్ కాంగ్రెస్ నేతలు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊర్దు మీడియం స్కూల్‌ను కమ్యూనిటి హాల్‌లో మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్‌రెడ్డి తన కార్పొరేటర్ నిధులతో ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రస్తుతం స్కూల్‌లో ఒకే రూమ్‌లో అన్ని తరగతులు జరుగుతున్నాయని, విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేరని, ఒకే మరుగుదొడ్డి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెంటనే స్పందించి ఉపాధ్యాయుల సంఖ్య పెంచి, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో ఎమ్మెల్యే బేతి పాదయాత్ర



రామంతాపూర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బేతి

**రామంతాపూర్, జూలై 25 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పర్యటిం చారు. భరత్‌నగర్, రాజేంద్రనగర్, నేతాజీనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటిం చి సమస్యలు తెలుసుకున్నారు. రామంతాపూర్ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సదుపాయం కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజేంద్రనగర్ విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేయాలని, తాగునీరు లోప్రెజర్ వస్తుందని ఫిర్యాదు చేశారు. అసరా ఫించన్లు మంజూరు చేయాల ని, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరారు. కోరారు. అనంతరం నెహ్రు నగర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. డివిజన్‌లో సమస్యల పరిష్కా రానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. రామంతాపూర్ చిన్న చెరువు అభి వృద్ధి చేయాలని, ఒపెన్ జిమ్ మరమ్మతులు చేయాలని సిపిఎం నేత ఎర్రం శ్రీనివాస్ ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, రఘుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.ముస్తాక్, జెసిబి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వరదనీటి మళ్లింపు పనులను పర్యవేక్షిస్తున్న జీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, జూలై 25 ప్రభాతవార్త :** భారీ వర్షాల నేపథ్యంలో డివిజన్‌లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. భారీగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై నీరుచేరి ఇబ్బందులు ఎదురవుతున్న ప్రాంతాలను ఆయన మంగళవారం పరిశీలించారు. బంజారా కాలనీ సమీపంలో బ్యాంకుకాలనీ, మునుగనూర్‌కు వెళ్లేదారిలో చౌరస్తాలో వరదనీరు భారీగా చేరి వాహనదారు లు, పాదచారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకుని సిబ్బంది తో కలిసి నీరు నిలువకుండా పనులు చేయించారు. అనంతరం జడ్పీహెచ్ ఎస్‌లో వరదనీరు చేరిన విషయం తెలుసుకుని కాలువను తీయించి వరద నీటిని అక్కడినుంచి మళ్లించారు. పాఠశాల ప్రాంగణంలో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని వెంటనే కూల్చివేసి ప్రమాదాలను నివారించాలని టౌన్‌ప్లానింగ్ అధికారి ఉమ, ఏఈ నరేంద్రతేజకు సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలు తీర్చి విపత్తు నివారణ బృందాలను ఏర్పాటు చేయాలి : కొలన్



బడంగ్‌పేట్ కమీషనర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న కొలన్ శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, జూలై 25 ప్రభాతవార్త:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ముంపు ప్రభావానికి గురవుతున్న బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో ప్రజల సమస్యలను తీర్చి విపత్తు నివారణ బృందాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి పలువురు బిజెపి నాయకులతో కలిసి కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ బడుగు సుమన్‌రావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల కాలనీల్లో సమస్యలు తలెత్తుతుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఇక్కడి ప్రజా ప్రతినిధులు స్వార్థ రాజకీయాలు చేస్తూ ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని పరిస్థితిని పరిశీలించి యుద్ధప్రాతిపదికన వర్ష ప్రభావిత ప్రాంతాల సమస్యలను పరిష్కరిస్తూ నాలాల పనులను పూర్తి చేయించాలని కమిషనర్ ను కోరారు. అదేవిధంగా వర్షాల నేపథ్యంలో కార్పొరేషన్‌లో విపత్తు నివారణ బృందాలను రంగంలో దించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిడి శేఖర్‌రెడ్డి, రామిడి మహేందర్‌రెడ్డి, కుంటి భాస్కర్, లక్ష్మీనారాయణ, మంగపతినాయక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వరదనీరు రోడ్లపై నిలవకుండా చర్యలు: శ్వేత

**సైదాబాద్, జూలై 25 ప్రభాతవార్త:** గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో రోడ్లపై వరదనీరు నిలవడంతో కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి మంగళవారం సంబంధిత సిబ్బందిని పిలిపించి సహాయకచర్యలు చేపడుతూ నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివి జన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రోబోటిక్స్ పోటీలో డాన్ హైస్కూల్ అగ్రస్థానం



బహుమతులను అందజేస్తున్న మజహర్ హుస్సేని, రెహమాన్ తదితరులు

**మలక్‌పేట, జూలై 25 ప్రభాతవార్త :** విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న అమెరికాకు చెందిన ఎన్జీవో సీడ్, టావోస్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో తొలి ఇంటర్‌స్కూల్ రోబోటిక్స్ పోటీలు నిర్వహించారు. మలక్‌పేటలోని డాన్ హైస్కూల్ విద్యార్థులు 21వ శతాబ్ది, భవిష్యత్తు సామర్థ్యాలు అనే పోటీలో ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. నార్త్ అమెరికాకు చెందిన డెక్కన్ అలుమ్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో మలక్‌పేటలోని డాక్టర్ హైదర్ ఖాన్ హాల్‌లో జరిగిన పోటీలలో నగరానికి చెందిన వివిధ పాఠశాలలనుండి విద్యా ర్థులు పాల్గొన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో విద్యా, సామాజిక రంగాలకు సహాయ, సహకారాలు అందిస్తున్న ఈ సంస్థ రోబోటిక్ పోటీలు నిర్వహించ డం గొప్ప విషయమని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గులాం అబ్బాస్, ఖైర్-నిసా ఫహీమ్, ఫజ్లూర్ రెహమాన్ ఖుర్రం ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న సీడ్ సంస్థ చైర్మన్ సయ్యద్ మజహర్ హుస్సేనీ మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో గతంలో లేని విద్యను కూడా అభ్యసిం చేందుకు ప్రస్తుతం అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విద్యలో ముందుకు రావాలన్నా రు. ఈ పోటీల్లో డాన్ హై స్కూల్ తొలి స్థానంలో నిలవగా, మెస్కో గ్రేడ్ హై స్కూల్ రెండవ స్థానంలో నిలిచింది. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మొమెంటో మెడల్స్, సర్టిఫికెట్‌లను అందజేశారు. విద్యార్థులకు రోబోటిక్స్ నేర్పించడంలో సహకరించిన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందజేశారు.

## నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి



బాక్స్‌డ్రైన్ పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

**మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, జూలై 25 ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్‌భాగ్‌డివిజన్ పరిధిలోని పీవిఎన్ కాలనీలో రూ. 22 లక్షలతో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అదే విధంగా మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసి కాలని బండ చెరువును ఎమ్మెల్యే హన్మంతరావు పరిశీలించారు. బండ చెరువు సుందరీకరణ పనులకు చర్యలు తీసుకుంటామన్నారు. చెరువు కబ్జా చేస్తే సహించేది లేదని ఎవరైనా కబ్జాకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డీఈలు పవన్, లౌక్య, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, మహేష్ కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, ప్రేమ్‌కుమార్, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, జీఎన్‌వి సతీష్‌కుమార్, గుండా నిరంజన్, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, నరేష్‌కుమార్, నవీన్‌యాదవ్, ఉపేందర్, వేముల శ్రీనివాస్, శంకర్ రావు, ఉమపతి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**వినాయక్‌నగర్ డివిజన్‌లో...** వినాయక్‌నగర్ డివిజన్ శివనగర్‌లో నూతనం గా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులు, బాక్స్‌డ్రైన్ పనులను ఆయన కార్పొ రేటర్ క్యానం రాజ్యలక్ష్మి అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షప్రభావానికి లోతట్టు ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా మున్సిపల్ అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. బాక్స్‌డ్రైన్ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని ఆర్.కె పురం చెరువు తూము పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే తెలంగాణ ఏర్పాటు : నందికంటి



నరేష్ బాబు ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటున్న నందికంటి శ్రీధర్

**నేరేడ్‌మెట్, జూలై 25 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది కేవలం కాంగ్రెస్ పార్టీనేనని మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీదర్ పేర్కొన్నారు. వినాయక్‌నగర్ డివిజన్ షెడ్యూల్ కులాల అధ్యక్షులు చేకొండ నరేష్‌బాబును కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు. టిఆర్ఎస్ పార్టీ పతనానికి మరెన్నో రోజులు లేవని త్వరలోనే ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక్‌నగర్ డివిజన్ అధ్యక్షులు సంతోష్, శ్రీనివాస్, చందు, సానాది శంకర్, గిరి, సంతోష్, రాకేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి సబిత

**ఎల్.బి.నగర్, జులై 25 ప్రభాతవార్త :** సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో బోనాల ఉత్సవాలు జరుపుకున్నారు. బోనాల ఉత్సవాల్లో విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని అంబేద్కర్‌నగర్, పోచమ్మబస్తి, భగత్‌సింగ్‌నగర్, శంకర్‌నగర్‌లలో జరిగిన బోనాల ఉత్సవాలలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ మేలు జరుగాలని కోరుకున్నారు. ఎప్పుడూ లేనివిధంగా సిఎం కేసీఆర్ హ యాంలో బోనాల పండుగకు అత్యధిక నిధులు కేటాయించడం జరుగుతుం దన్నారు. నగరంలో బోనాలను వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు.

## గుండె నొప్పితో మీర్‌పేట్ వాటర్‌మెన్ మృతి

**సరూర్‌నగర్, జూలై 25 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లో వాటర్‌మెన్‌గా పని చేస్తున్న జనప్రియామహానగర్ కాలనీ నివాసి ఎం.శ్రీనివాస్ గుండెపోటు తో ఆకస్మిక మృతి చెందారు. సోమవారం ఛాతీలో తీవ్ర నొప్పి రావడంతో కుటుంబసభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయిం ది. హఠాన్మరణం చెందిన శ్రీనివాస్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. శ్రీనివాస్ మృతి చెందాడనే విషయం తెలుసుకున్న ఎఐటియుసి గౌరవాధ్య క్షుడు అయోధ్య వెంకట రమణారెడ్డి, కార్యదర్శి నరేందర్‌లతో పాటు యాదయ్య, సతీష్, బల్వంత్, దశరథ్ తదితరులు ఆయన నివాసానికి వెళ్ళి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## చిలుకానగర్‌లో మంచినీటి పైప్‌లైన్ పనులు

**ఉప్పల్, జూలై 25 ప్రభాతవార్త :** చిలుకానగర్ మల్లికార్జున్‌నగర్‌లో సిసిరోడ్ల నిర్మాణంతోపాటు, మంచినీటి పైప్‌లైన్లు వేయించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం డివిజన్ పరిధిలో చేపడుతున్న పనులను పరిశీలిం చి తగు సూచనలు చేశారు. ఒఆర్ఆర్ ఫేజ్ -2 పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.డివిజన్‌లో మౌళిక సదుపాయాలు కల్పించేం దుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డివిజన్ సమాగ్రాభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొందల్‌రెడ్డి, కె.జగన్, నారాయణరెడ్డి, ఉపేం దర్, సుందర్, అశోక్, మహేందర్, సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, జూలై 25 ప్రభాతవార్త :** ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. సుమారు 40 మంది లబ్దిదారులకు మైనార్టీ విభాగం నుండి మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. సిఎం సహాయ నిధి చెక్కులు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ తది తర చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు.

## 29న లక్ష్మినగర్‌లో కళ్యాణ మహోత్సవం

**సైదాబాద్, జూలై 25 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మినగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 29వ తేదీ శనివారం ఏకాదశి నాడు శ్రీ వేంకటేశ్వర స్వామి శ్రీ లక్ష్మి, భూలక్ష్మిల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ వైఎస్ఆర్ మూర్తి తెలిపారు. శ్రీవారి కళ్యాణ మహోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భానుప్రసాద్, ఓఎస్ఆర్ మూర్తి, రంగారావు, ప్రసాద్, వేదుల కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో లక్ష్మారెడ్డి పూజలు

**ఉప్పల్, జూలై 25 ప్రభాతవార్త :** రేణుక ఎల్లమ్మ దయతో ఉప్పల్ నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు బిఆర్ఎస్ సీని యర్ నేత బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు భువనగిరి మండ లం, వడపర్తి గ్రామ సర్పంచ్ ఏలిమినేటి కృష్ణారెడ్డి ఆహ్వానం మేరకు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా రేణుక ఎల్లమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, నరోత్తమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ప్రకటించిన రూ.50 కోట్లను ఎస్ఎన్‌డిపి పనులకు కేటాయించండి : మేయర్ పారిజాత



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జూలై 25 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎస్ఎన్‌డిపి పనుల పూర్తి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని మంగళ వారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పలువురు కార్పొరేటర్లతో కలిసి జిల్లా కలెక్టర్ హరీష్‌కు వినతి పత్రం సమర్పించారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని పలు కాలనీలు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల వల్ల వరద ముంపు బారిన పడ్డాయనీ దీంతో ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎస్ఎన్‌డిపి పనులను చేపట్టడం జరిగిందని, అప్పట్లో నిర్దేశించిన పనుల్లో కొన్ని ఇప్పటికీ ప్రారంభం కాకపోగా కొన్ని పనులు నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయని కలెక్టర్‌కు వివరించారు. కార్పొరేషన్ మొత్తంలో ఎస్ఎన్‌డిపి పనులు పూర్తి చేయడానికి సుమారు రూ.64 కోట్లతో ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని, ఆ పనుల కోసం కార్పొరేషన్ రూ.7 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. మిగిలిన పనులను పూర్తి చేయడానికి రూ.57 కోట్లు అవసరమవుతాయని, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సిఎం కెసిఆర్ బడంగ్‌పేట్ కార్పొరేషన్‌కు రూ.50 కోట్లు ప్రకటించారని ఈ నేపథ్యం లో కార్పొరేషన్‌లో ఎస్ఎన్‌డిపి పనుల పూర్తి చేయడానికి సదరు నిధులను కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నేనావత్ బాలు నాయక్, బండారి మనోహర్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నాయకులు రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, సుభాన్‌యాదవ్ పాల్గొన్నారు.

## నాగోల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



సుధీర్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న ప్రవీణ్‌గౌడ్

**ఎల్.బి.నగర్, జులై 25 ప్రభాతవార్త :** నవచైతన్య యువజన సంఘం, శ్రీమహంకాళి దేవస్థానం కమిటీ, శ్రీపోచమ్మ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాగోల్ బోనాల జాతర వైభవంగా నిర్వహించారు. శ్రీమహంకాళి, శ్రీపోచమ్మ అమ్మవాళ్లకు భక్తులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణయాదవ్, రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, బిఆర్ఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, చెరుకు ప్రశాంత్‌కుమార్‌గౌడ్, అనంతుల రాజారెడ్డి, తూర్పటి చిరం జీవి, బద్దం మహేందర్‌గౌడ్, చింతల సురేంద్రనాథ్‌యాదవ్, నవ చైతన్య యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సంస్కృతికి ప్రతీక బోనాల ఉత్సవాలు : చెకొలేకార్



బోనాల ఉత్సవాలను నిర్వహిస్తున్న చెకొలేకార్ తదితరులు

**మలక్‌పేట, జూలై 25 ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బోనాల ఉత్సవాలు నిలుస్తాయని మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. సలీంనగర్‌లోని మహంకాళి బోనాల ఉత్సవాలను చెకొలేకార్ ఆధ్వర్యంలో మేళతాళాలు, పోతరాజుల విన్యాసాల మధ్య అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవ త్సరం అమ్మవారి బోనాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో యాదిలాల్, కృష్ణ, మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాలపై అవగాహన లేని అందెల

**ఎల్.బి.నగర్, జులై 25 ప్రభాతవార్త :** ఉర్దూ మీడియం పాఠశాలపై అసత ప్రచారం చేస్తూ బిజెపి పబ్బం కదుక్కుంటుందని, నయా పైసా పని చేయని బీజేపీ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటని ఆర్కేపురం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు మురుకుంట్ల అరవింద్‌శర్మ, పెండ్యాల నాగేష్, సాజిద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నాయకుడు అందెలా శ్రీరాములుయాదవ్ అవగాహన లేకుండా ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. స్థానికుల కోరిక మేరకు ఉర్దూ మీడియం పాఠశాలను మంత్రి సబితాఇంద్రారెడ్డి ఏర్పాటు చేశారని ఉర్దూపై విషం చిమ్ముతూ, మైనార్టీలను విద్యకు దూరం చేయటానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. మంత్రి ప్రత్యేక కృషితో పాఠశాలను ఏర్పాటు చేస్తే నేడు 178 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారని తెలిపారు. మూడేళ్ల వరకు ప్రయివేటు భవనంలో కొనసాగిన పాఠశాలకు నెల వారి అద్దె చెల్లించిన ఘనత మంత్రికే దక్కుతుందన్నారు. మంత్రిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## డ్రైనేజీలను పట్టించుకోని అధికారులు : చిలుక



పొంగుతున్న డ్రైనేజీ నీ పరిశీలిస్తున్న ఉపేందర్‌రెడ్డి, గణేష్‌నేత

**ఎల్.బి.నగర్, జులై 25 ప్రభాతవార్త :** డ్రైనేజీలు పొంగిపొర్లడంతో కాలనీలో దుర్గంధంగా మారుతున్నప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవ డంలేదని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేంద్రరెడ్డి ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలోని హరిపురికాలనీలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పొంగి పొర్లుతున్న డ్రైనేజ్ లను, దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్ ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పొంగి పొర్లుతున్న డ్రైనేజ్‌లను, దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్‌ను అధికారులు ఎందుకు బాగు చేయడం లేదని ప్రశ్నించారు. కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్యలు పునరావృతమవుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నిం చారు. సమస్యలను గుర్తించి చర్యలు తీసుకోవడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సమస్యలపై దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సిసెల్ కన్వీనర్ బండి మధుసూదన్‌రావు, కళ్యాణ్‌యాదవ్, సలీమ్, శ్రీకాంత్‌రెడ్డి, విజయ్, జహంగీర్, విప్లవ్, అనిల్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.